ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ
సోమవారం 1-09-2025
పేజీలు : 10

## ప్రధాని నరేంద్రమోడీ తల్లిపై అవమానకర వ్యాఖ్యలు సిగ్గుచేటు

- నరేంద్రమోడీకి రాహుల్ గాంధీ బహిరంగ క్షమాపణ చెప్పాలి
- బిజెపి మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజుగౌడ్

6 లో..



# నామినేటేడ్ పోస్టులపై ఆశలు

- సెప్టెంబరు నెలా ఖరులోగా కొలిక్కితెచ్చే యోచన
- వినాయక చవితి నుంచి నిమజ్జనంలోగా నామినేటెడ్ భర్తీకి గ్రీన్‌సిగ్నల్
- ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్న ఆశావహులు



వరంగల్ : స్థానిక సంస్థల ఎన్నికలు, నామినేటెడ్ పదవుల నియామకాలపై కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకుంది. గణేశ్ నిమజ్జనంలోపే నామినేటెడ్ పదవులను భర్తీచేయాలని శనివారం జరిగిన పార్టీ కోర్‌కమిటీ, పీఏసీ సమావేశంలో నిర్ణయించారు. ఈలోగా గణేశ్ చతుర్థి నుంచి నిమజ్జనం జరిగే లోపు నామినేటెడ్ పదవుల భర్తీ పూర్తిచేయాలని నిర్ణయించింది. రాష్ట్రస్థాయి కార్పొరేషన్ల చైర్మన్లతో పాటు, వైస్‌చైర్మన్, డైరెక్టర్ పదవులనూ భర్తీ చేయాలని, ఇప్పటికే ఆశావహుల జాబితాలను పార్టీ జిల్లా పరిశీలకులు, ఇన్‌చార్జి మంత్రులు, మంత్రులు, ఎమ్మెల్యేల ద్వారా అధిష్టానానికి, సీఎంకు చేరవేశారు. నామినేటెడ్ పదవుల భర్తీకి గ్రీన్‌సిగ్నల్ రావడంతో ఉమ్మడి జిల్లాలోనూ ఆశావహులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.

## ఎల్కతుర్తి భీమదేవరపల్లి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పాటు

- ఎల్కతుర్తి కి చైర్మన్ డైరెక్టర్లు ఎన్నిక
- ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా సుక్కినే సంతాజి.
- డైరెక్టర్లుగా గొడిశాల రాజయ్య గౌడ్. బచ్చు బాబురావు

6





## మణికంఠ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**రాయపర్తి ఆగస్టు 31 ప్రజా జ్యోతి :**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలంగట్టికల్ గ్రామం లో ఆదివారం మణికంఠ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం లో మహా అన్న ప్రసాదం కార్యక్రమాన్ని ముఖ్య అతిధులు గా బిళ్ల సుధీర్ రెడ్డి. జాటోత్ హమ్య హాజరై ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన పెంపొందించుకోవాలని ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని అన్నారు. అన్నదానం మహాదానమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెవ్వ కాశీనాథం, నరసింహుల రామ్మూర్తి, చెవ్వ వెంకన్న, బొమ్మెర కృష్ణ, నంచర్ల లక్ష్మణ్ మెరుగుసత్యనారాయణ, నా మురళి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మైలారంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**రాయపర్తి ఆగస్టు 31 ప్రజా జ్యోతిః**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలంమైలారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 2009- 2010 బ్యాచ్ కు సంబంధించిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆనాటి సంఘటనలు,మధురానుభూతులు విద్యార్థులతో ఉపాధ్యాయులకు ఉపాధ్యాయులకు విద్యార్థులతో ఉన్న అనుబంధం నెమరు వేసుకుంటూ ఈ సమ్మేళనంలో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆనాటి ప్రధానోపాధ్యాయురాలు విజయ, భద్రయ్య, రావుల భాస్కరరావు ,తండా ప్రభాకర్ ,సోమయ్య విజయలక్ష్మి ,తిరునాగారి నిర్మల మారంరోజా రాణి, మీనా కుమారి ,ఉప్పలయ్య, జివిఆర్అందరికీ ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది కోలా రాజు కొమ్ము ప్రభాకర్ ఎండి రహీం బోయిని సంపత్ బాధ అశోక్ పోతార్ల సుధాకర్ నాయిని శ్రీను సుమన్ చిర్రా అశోక్ టి సరిత స్వప్న భవాని స్వాతి శిరీష మరియు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత

**వరంగల్ సిటీ, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):**సనాతన హిందూ సేవా సమితి వారు ఓ నిరుపేద కుటుంబానికి బాసటగా నిలిచారు. నగరంలోని కరీమాబాద్ లక్ష్మి నగర్ కు చెందిన త%శ్రీ%గెల్లపల్లి శ్రీవాణి చిన్న వయసులోనే భర్త చనిపోయి పిల్లల పోషణ, చదువులు భారంగా మారి ఆర్థికంగా ఇబ్బందుల్లో జీవనం




సాగిస్తున్నారు. విషయం తెలుసుకున్న సనాతన హిందూ సేవా సమితి బాధ్యులు ఆదివారం శ్రీవాణి కుటుంబానికి రెండు నెలలకు సరిపడా బియ్యం మరియు నిత్యావసరాలు అందించారు. ఇది తమ 104వ సేవా కార్యక్రమం అని సమితి వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్ తెలిపారు. కార్యక్రమంలో నగేష్ తో పాటు సమితి అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, గ్రూప్ సభ్యులు దీకొండ అమర్నాధ్, గంగిడి ధర్మారెడ్డి, వల్లాల రాకేష్, బడుగు రాము పాల్గొన్నారు.

# ఘనంగా పద్మశాలి సంఘం వార్షికోత్సవం

- ముఖ్యఅతిథిగా హాజరైన 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన
- నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక
- అధ్యక్షులుగా గుండు పూర్ణచందర్ ఎన్నిక




**వరంగల్ సిటీ, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):**
పరపతి సంఘాలు ఆర్థికంగా పరస్పరం సహకరించుకోవడానికి ఎంతోగానో ఉపయోగపడతాయని 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు. పద్మశాలి సంక్షేమ పరపతి సంఘం అభివృద్ధి కొరకు సంఘ కార్యవర్గంతో పాటు సభ్యులందరూ సహకరించుకోవాలని కోరారు. ఆదివారం నగరంలోని రంగశాయిపేటలోని కాంక్ష కన్వెన్షన్ హాల్ నందు పద్మశాలి సంక్షేమ పరపతి సంఘం 24వ వార్షికోత్సవం(12వ మహాసభ) సంఘం అధ్యక్షులు గుండు పూర్ణచందర్ అధ్యక్షతన జరిగినది. ఈ వార్షికోత్సవ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించి పలు తీర్మానాలను ఆమోదించడమైనది. అనంతరం పరపతి సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. నూతనంగా రెండవసారి అధ్యక్షులుగా ఎన్నికైన గుండు పూర్ణచందర్ మాట్లాడుతూ 2001 సంవత్సరంలో రంగశాయిపేట, శంభునిపేటలో ఉన్న పద్మశాలీలందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి ఆనాడు ఉన్న పెద్దలు కీ.శే. బిట్ల వెంకటయ్య, కీ.శే. కేదాసి ఉప్పలయ్య, కీ.శే. చింతల రాజయ్య, ఆడేపు వెంకటస్వామి లు ఈ పరపతి సంఘాన్ని స్థాపించారని అన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకు పోవాల్సిన బాధ్యత నూతనంగా ఎన్నికైన కార్యవర్గ కమిటీతో పాటు సభ్యులందరిపై ఉందని అన్నారు. పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఆడెపు వెంకటస్వామి, అధ్యక్షులుగా గుండు పూర్ణచందర్, ప్రధాన కార్యదర్శిగా పరికిపండ్ల రాజేశ్వర్ రావు, కోశాధికారిగా దేవులపల్లి ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా గుండు శ్రీరంగం, పసుపునుటి కోటేశ్వర్, సహాయ కార్యదర్శులుగా కోమాకుల పూర్ణకుమార్, దేవులపల్లి సత్యనారాయణ, వలుపదాసు రాజశేఖర్, వనం వేణు, అనుమాండ్ల ఉపేందర్, పలుపదాసు కృష్ణ, గుండు మోహన్, దేవులపల్లి శ్రీనాథ్, ఆర్గనైజర్లుగా చిమ్మని చంద్రమౌళి, దేవులపల్లి రవీందర్, కందగట్ల శ్రీరాములు, చిమ్మని పెద్దిరాజు, సహాయ కోశాధికారులుగా అనుమాండ్ల రమేష్, బూర రవీందర్, గుండు సురేష్, కార్యవర్గ సభ్యులుగా గుండు సదానందం, గుండు సత్యనారాయణ, పరికిపండ్ల రమేష్, పరిమళ గౌరమ్మ, బలబద్ర నిర్మల, దేవులపల్లి శ్రీకాంత్, కూరపాటి సమ్మయ్య, వనం నరసయ్య, కందగట్ల రాజ్ కుమార్, వనం శ్రీకాంత్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఎన్నికల పరిశీలకులుగా పసుపునుటి కోటేశ్వర్, దేవులపల్లి దయాకర్ లు వ్యవహరించారు.

# మెడికవర్ లో అరుదైన వ్యాధి నిర్ధారణ, చికిత్స విజయవంతం



**వరంగల్ సిటీ, ఆగస్టు 31(ప్రజాజ్యోతి):**
వరంగల్ మెడికవర్ ఆసుపత్రి వైద్యులు ఒక అరుదైన, ప్రాణాపాయమైన వ్యాధి హీమోఫాగోసిటిక్ లింఫోహిస్టియోసైటోసిస్ (హెచ్ ఎల్ హెచ్) ను విజయవంతంగా గుర్తించారు. ఈ కేసు ఎప్స్టీన్%-%బార్ వైరస్ (ఈబివి) కారణంగా ప్రేరేపించబడింది. హెచ్ ఎల్ హెచ్ అనేది రోగ నిరోధక వ్యవస్థలో తీవ్రమైన ప్రతిచర్యతో కూడిన ప్రమాదకర పరిస్థితి. ఈబివి సోకిన తర్వాత రోగనిరోధక కణాలు అదుపు తప్పి అధిక సైటోకైన్స్ ఉత్పత్తి చేస్తాయి. ప్రపంచవ్యాప్తంగా ఇది చాలా అరుదుగా కనిపించే వ్యాధి, ప్రతి సంవత్సరం సుమారు మిలియన్ మందిలో 1.2 కేసులు మాత్రమే గుర్తించబడుతున్నాయి. రోగి 26 ఏళ్ల గృహిణి, రెండు వారాలుగా తీవ్ర జ్వరం, బలహీనత, కడుపు నొప్పి, శ్వాసకోసంలో ఇబ్బందులతో ఆసుపత్రిలో చేరారు. పరీక్షల్లో ప్లేట్లెట్లు 45,000/ మ్యూఎల్ వరకు తగ్గడం, లివర్ ఎంజైమ్స్ పెరగడం, ఫెరిటిన్ స్థాయి 2000 ఎన్ జి/ఏం ఎల్ కంటే ఎక్కువగా ఉండడం, ట్రైగ్లిజరైడ్స్: 6000 ఏంజి/ డీఎల్, ఫైబ్రినోజెన్: 120 ఏంజి/ డీఎల్, బోన్ మారో బయాప్సీ మరియు ఈబీవి ఐజిఏం పాజిటివ్ అని తేలింది. తదుపరి పరిశీలనలో ఈ కేసు ఈబివి- ట్రిగ్గర్డ్ సెకండరీ హెచ్ ఎల్ హెచ్ అని నిర్ధారించారు. వైద్య బృందం వెంటనే హెచ్ ఎల్ హెచ్ ప్రోటోకాల్ ఆధారంగా %×ఎ% డెక్సామెథాసోన్ చికిత్స ప్రారంభించి, అత్యవసర వైద్య సహాయం అందించింది. ఈ కేసు చాలా క్లిష్టమైనది. ఆలస్యమైతే ప్రాణాపాయం తప్పదు. సమయానికి నిర్ధారణ చేసి సరైన చికిత్స ఇవ్వడం వల్ల రోగిని స్థిరపరచగలిగాం అని డా. ఏ. వెంకటేశ్వర్ రావు, కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ అండ్ హెపటాలజిస్ట్ పేర్కొన్నారు.

# దళిత మహిళా రైతుకు అధికారులు న్యాయం చేయాలి

**- ప్రజాసంఘాల విజ్ఞప్తి.**

**పర్వతగిరి, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):**
పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన దళిత మహిళా రైతు చీదురు వెంకటమ్మ కు తనకున్న వ్యవసాయ భూమిలో నాటు వేసుకోగా ఇట్టి నాటును ట్రాక్టర్ తో చెడగొట్టిన పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకొని దళిత మహిళ రైతుకు న్యాయం చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ స్థానిక రెవెన్యూ పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం



రోజు దళిత మహిళా రైతు చీదురు వెంకటమ్మ తో కలిసి చెడగొట్టిన పొలం నాటును పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ సర్వేనెంబర్ 731/3 లో మూడు ఎకరాల 27 గుంటల వ్యవసాయ భూమి దళిత మహిళ రైతుకు వారసత్వ ప్రకారంగా వస్తుందని వివరించారు. సంబంధిత స్థానిక రెవెన్యూ పోలీస్ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపించి దళిత మహిళ రైతుకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత మహిళా రైతు చిదురు వెంకటమ్మ వున్నారు.

# బిజెపి, బిఆర్ఎస్ పార్టీల చీకటి ఒప్పందమే రాష్ట్రంలో యూరియా కొరత

- కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించని రాష్ట్ర ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్.
- రైతులపై సవతి తల్లి ప్రేమ.. చూపిస్తున్న బిఆర్ఎస్..
- రైతులకు సంకెళ్లు వేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదికదా.
- మండల కాంగ్రెస్ నాయకులు నరెడ్ల సంతోష్



**పర్వతగిరి, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):** గత ప్రభుత్వంలో రైతులకు సంకెళ్లు వేసి ఇబ్బందులు పాలు చేసిన బిఆర్ఎస్ నాయకులు ఈనాడు రైతులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నరెడ్ల సంతోష్ అన్నారు. ఇటీవల వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో జరుగుతున్న యూరియా కొరత విషయమై సోషల్ మీడియాలో మరియు బిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వం పై చేస్తున్న అసత్య ప్రచారాల గురించి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంతోష్ మాట్లాడుతూ అధికారం పోతే కానీరైతులు, ప్రజలు గుర్తుకు రాలేదని, గతంలో యూరియా కోసం ఆధార్ కార్డులు, చెప్పులు లైన్ లో పెట్టి నిలుచున్న రోజులు బారస నాయకులు ఎలా మర్చిపోయి మాట్లాడుతున్నారో అని అన్నారు. రాష్ట్రంలో రామారావు డ్రామాలు చేస్తుంటే మండలంలోని బిఆర్ఎస్ నాయకులు తలుపులు, తాళాలు కొడుతున్నారని, బిఆర్ఎస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే గత పది సంవత్సరాలుగా రైతులకు చేసింది ఏమిటో, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 20 నెలల కాలంలో చేసింది ఏమిటో చర్చకు సిద్ధంగా ఉండాలని సంతోష్ అన్నారు. కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఎంపీలు ఏం చేస్తున్నారని సీనియర్ నాయకులు మాజీ మంత్రి నిన్న పత్రికా ముఖంగా ప్రశ్నించారు.. పార్లమెంటులో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు నిరసన తెలపడం వల్లే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణకు 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసేందుకు అనుమతించింది. ఈ విషయం తెలంగాణ రాష్ట్రంలోని యావత్ రైతాంగానికి తెలుసు కానీ ఆ మాజీ మంత్రికి ఎందుకు తెలియలేదు అనేది ప్రశ్నగా మారిందని,వారికి మిత్రపక్షమైన బిజెపి ఎంపీలు తెలంగాణకు యూరియా కొరత పై ఏక్కడ మాట్లాడలేదని పోనీ మీరైనా ప్రశ్నిస్తున్నారా అంటే అదీ లేదని బిజెపి బిఆర్ఎస్ ల చీకటి ఒప్పందమే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇబ్బందుల పాలు చేస్తుందని యూరియా కొరత సృష్టిస్తున్నారని సంతోష్ అన్నారు.. ప్రజలలో వచ్చే ఆదరణ చూసి ఓర్వలేకనే ఇలాంటి పనులు చేస్తున్నారని,మండల అధికారులు వారి నివేదికను చిత్తశుద్ధితో విచారణ జరిపి ప్రభుత్వానికి అందిస్తూ ఉంటే కాంగ్రెస్ కండువా వేసుకున్న కార్యకర్తల ప్రవర్తిస్తున్నారని కొందరు సోషల్ మీడియా వేదికగా మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు, మరి ఈ అధికారులు కూడా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పనిచేసిన వారేనని అప్పుడు కూడా ఇలాంటి సన్నివేశాలు చాలా జరిగాయి అప్పుడు వారు బిఆర్ఎస్ కండువా వేసుకున్న కార్యకర్తలల ప్రవర్తిస్తే, ఈరోజు కాంగ్రెస్ కండువా వేసుకున్న కార్యకర్తలల ప్రవర్తించడంలో ఆశ్చర్యం లేదని సంతోష్ ఎద్దేవ చేశారు. ఈ ప్రజా ప్రభుత్వంలో అధికారులపై ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేకుండా అధికారుల పని వారే చేసుకునే వెసులుబాటు ప్రజా ప్రభుత్వం కల్పించిందని,ప్రజా పాలనకు, ధోరల పాలనకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని ఇప్పటికైనా మండల బిఆర్ఎస్ నాయకులు డ్రామాలు మానేసి ప్రజా సమస్యల పైన పోరాడాలని సంతోష్ హితవు పలికారు.

# ఓటర్ జాబితాలో చేర్పులు మార్పులపై ఓటర్లకు అవగాహన

**మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్**

**రాయపర్తి ఆగస్టు 31 ప్రజా జ్యోతి:** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారంరాయపర్తి మండలం ఊకల్, బాలాజీ తండా, జగన్నధపల్లి గ్రామాలలోరాబోయే స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ గ్రామ పార్టీల ఆధ్వర్యంలోరాష్ట్ర ప్రభుత్వం ఓటర్ లిస్టో చేర్పులు మార్పులు సందర్భంగా ఇంటి ఇంటికి తిరుగుతూ ఓటర్ లకు అవగాహన కల్పించి, వార్డ్ ల ప్రకారం ఇంచార్జి లను వేసినరాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి,ఎంపీటీసీ పరిధి పార్టీ ఇంచార్జి ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ నాయకులు బద్దం వేణు గోపాల్ రెడ్డి, ఆయా



గ్రామల పార్టీ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతపై కళాజాత ప్రదర్శన




**వరంగల్ సిటీ, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):** వరంగల్ మహా నగర సంస్థ ఆధ్వర్యంలో నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజాపాయ్ మరియు సీఎంహెచ్ఓ బి రాజారెడ్డి ల ఆదేశానుసారం నగరంలోని గ్రేటర్ వరంగల్ 23, 24, 25, 27 డివిజన్ల పరిధిలో పరిసరాల పరిశుభ్రతపై కరుణాకర్ కళాబృందం కళాజాత ప్రదర్శన నిర్వహించింది. ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, డెంగ్యూ, మలేరియా, సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వాడకం వల్ల వచ్చే ఇబ్బందులు, అనర్థాలు, అలాగే అనారోగ్య సమస్యలు గూర్చి పాటలు, డాన్సులు ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు ఆకులపెల్లి కరుణాకర్ టీమ్ లీడర్, చిరంజీవి, రామ్, సునీల్, సంధ్య, సతీష్, శానిటరీ సూపర్ వైజర్ పసునూరి భాస్కర్, గోల్కొండ శ్రీనివాస్, జవాన్లు కుమారస్వామి, సాంబయ్య, దయాకర్, సునీత, కుమారస్వామి, శరత్ లతో పాటు మలేరియా మరియు శానిటేషన్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించాలి

**-ప్రజలతో పోలీసులు మమేకంగా ఉండాలి**

**-రూరల్ పోలీస్ స్టేషన్ తనిఖీ-జనగామ వెస్ట్ జోన్ డీసీపీ రాజ మహేందర్ నాయక్.**



**రఘునాథపల్లి, ఆగస్టు 31( ప్రజాజ్యోతి):** వినాయక నవరాత్రి ఉత్సవాలు ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు నిబంధనలు పాటించాలని వినాయక మండపాల వద్ద అప్రమత్తంగా ఉండాలని జనగామ వెస్ట్ జోన్ డిసిపి రాజమహేందర్ నాయక్ సూచించారు. ఆదివారం రఘునాథపల్లి రూరల్ సర్కిల్ కార్యాలయం వార్షికోత్సవాల భాగంగా తనిఖీలు చేసి రికార్డులను పరిశీలించి సిబ్బందికి పాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గణేష్ నిమజ్జనన్ని శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ కృషి చేస్తుందని అన్నారు.ప్రతిరోజు రాత్రి నలుగురు పోలీసులతో జిల్లా వ్యాప్తంగా భద్రత తిరుగుతున్నారని అన్నారు. వినాయక మండపాలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటించాలన్నారు. విద్యుత్తు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. సమస్యలు ఉంటే 100 కు సమాచారం ఇవ్వాలి అన్నారు. వినాయక నిమజ్జనం రోజు తీసుకోవలసిన నిబంధనలు పాటించాలని ఎలాంటి గొడవలు అవంచానియా సంఘటనలు ప్రమాదాలు జరగకుండా శాంతియుత వాతావరణంలో శోభాయాత్ర సాగేలా పోలీసులకు సహకరించాలని కోరారు. బందోబస్తు పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తున్నామని.. మండపాల వద్ద ఏర్పాటుచేసిన పాయింట్ బుక్కును చెక్ చేయాలని సూచించారు.పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా ఉండాలని కోరారు ప్రతి పౌరుడు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు.పోలీసులు పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యాదు పట్ల మర్యాదగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని కోరారు. నిత్యం పోలీసులు ప్రజలతో మమేకం అవుతున్నారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ ఏసిపి భీమ్ శర్మ, రఘునాథపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి,సబ్ ఇన్స్పెక్టర్లు నరేష్ యాదవ్,శ్రావణ్ కుమార్, నవీన్ కుమార్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# "సైకిల్ తొక్కుదాం - ఆరోగ్యాన్ని పెంపొందించుకుందాం"

**- ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు**

**వరంగల్ సిటీ, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):** జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని ఏవివి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో "ఆరోగ్యవంతమైన దేశం కోసం ఆరోగ్యవంతమైన యువత" అనే అంశంతో ఏవివి కళాశాల నుండి



పోచమ్మ మైదాన్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కోడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత ప్రభుత్వ యువజన శాఖ ఆదేశాల మేరకు ఆరోగ్యవంతమైన భారతదేశం కోసం ఆరోగ్యవంతమైనయువతనినాదంతో సైకిల్ ర్యాలీ నిర్వహించబడుతుందని అన్నారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశం ఏమనగా ప్రతి ఒక్కరూ రోజు కనీసం 30 నిమిషాలు లేదా రెండు నుంచి ఐదు కిలోమీటర్ల వరకు సైకిల్ తొక్కినచో ఆరోగ్యంగా ఉంటారని ఎన్నో అధ్యయనాలు, వైద్యుల సలహా మరియు గణాంకాలు తెలియజేస్తున్నాయని దీనివల్ల రూపాయి ఖర్చు లేకుండా 100 శాతం ఆరోగ్యంతో పాటు ఆరోగ్యవంతమైన కలుషితరహిత వాతావరణం లభిస్తుందని, ఎన్నో ట్రాఫిక్ ఇబ్బందులు ,పొల్యూషన్ తగ్గుతుందని మరియు సేవ్ ఆయిల్ తో దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కూడా ఇది దోహదపడుతుందని అన్నారు. వాలంటీర్లు సైకిల్ తో ఆరోగ్యం అనే నినాదాలు చేస్తూ "జీరో ఖర్చు జీరో పొల్యూషన్" మరియు "100 శాతం ఆరోగ్యం" లభిస్తుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వాలంటీర్లు దేవి శ్రీ ప్రసాద్, ఎన్ క్రాంతి, కే సాకేత్, సాయి హర్షిత్, అర్జున్ కార్తికేయ, రాజ్ కుమార్, నీరజ్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో జాతీయ బృంద గీతాల పోటీలు

**- సెప్టెంబర్ 13న నిర్వహణ**

**- బివిపి శాఖ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ డి సుధీర్ కుమార్**

**వరంగల్ సిటీ, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):** భారత్ వికాస్ పరిషత్ ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 13న బృందగీతాల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ డి సుధీర్ కుమార్ తెలిపారు. బివిపి జిల్లా స్థాయి సమావేశం ఆదివారం నగరంలోని కెవిఎన్ రెడ్డి కాలనీలోని డేఫిడల్ హైస్కూల్లో జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ, బీవీపీ రాష్ట్ర శాఖ ఆదేశాలనుసారం విద్యార్థులకు జాతీయ బృంద గీతాల పోటీలను నిర్వహించి బహుమతుల అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం బివిపి కార్యదర్శి కె సత్యనారాయణ మాట్లాడుతూ హనుమకొండలోని సామ జగన్మోహన్ హాల్లో నిర్వహించనున్న ఈ పోటీలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. పోటీల్లో పాల్గొనే



విద్యార్థులు తమ వివరాలను కన్వీనర్ కమలా మనోహర్ ఫోన్.నం. 9440604347 లేదా 9866660374 కు పంపాలన్నారు. ఇంకా ఈ సమావేశంలో బి వెంకట్ రెడ్డి, చంచల అగర్వాల్, సంతోష్ రెడ్డి రామారావు, అజితారాణి, వివేకానంద ప్రసాద్, ఎం దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి మరొకరికి తీవ్ర గాయాలు

**హసన్ పర్తి, ఆగస్టు-31(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండలంలోని నాగారం సమీప ఏకశిలా స్కూల్ క్రాస్ రోడ్డు వద్ద శనివారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో కమలాపూర్ లహరి ఫ్లెక్సీ ప్రింటర్ అధినేత పొరాండ్ల రాజు తీవ్రంగా గాయపడ్డారు. రాజు వద్ద పని చేసే జియాయొద్దీన్ (32) అక్కడికక్కడే మృతి చెందాడు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం రాత్రి 11 గంటల సమయంలో రాజు, జియాయొద్దీన్ ఇద్దరూ ప్రయానిస్తున్న ద్విచక్ర వాహనం అదుపు తప్పి క్రింద పడిపోవడంతో



జియొద్దీన్ గాలిలో ఎగిరిపడి అక్కడికక్కడే మృతిచెందగా, రాజుకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న హసన్ పర్తి 108 అంబులెన్సు సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ ప్రకాష్, పైలట్ నాగరాజు గాయపడిన రాజుకు ప్రథమచికిత్స చేస్తూ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమాచారం అందుకున్న హసన్ పర్తి పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

## సీతానాగారంలో మన్ కీ బాత్ కార్యక్రమం వీక్షించిన నాయకులు

**హసన్ పర్తి, ఆగస్టు-31(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండలం సీతానగరంలో ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేపట్టిన "మన్ కీ బాత్" కార్యక్రమాన్ని గ్రామంలోని బూత్ అధ్యక్షులు పింగిలి ఉమా రెడ్డి నివాసంలో వీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.మండల అధ్యక్షుడు మారం తిరుపతి, కార్యదర్శి దాది మధుసూదన్, నాయకులు మట్టెడ సుమన్, సూదుల శ్రీనివాస్ రెడ్డి, పిండి శివకుమార్, పొట్లబత్తిని రాజేష్, సోనబోయినవంశీయాదవ్తదితరులు పాల్గొన్నారు.ప్రధానమంత్రి సందేశంలోని ముఖ్యాంశాలుమాన్సూన్ వర్షాలతో జరిగిన నష్టాలపై సానుభూతి వ్యక్తం చేశారు.పుల్వామాలో నిర్వహించిన రాయల్ ప్రీమియర్ లీగ్ వంటి క్రీడా పోటీలను అభినందించారు.రష్మితా సాహూ, మోహిన్ అలీ, 'సోలార్ దీదీ' దేవకి వంటి స్ఫూర్తిదాయక వ్యక్తులను ప్రస్తావించారు.ప్రతిభా



సెట్టు పోర్టల్ ద్వారా యువతకు అవకాశాలను అందిస్తున్న విధానాన్ని వివరించారు.హైదరాబాదు విడుదల దినోత్సవాన్ని జాతీయ గౌరవ దినంగా గుర్తించారు.పండుగలను స్వదేశీ భావంతో జరుపుకోవాలని, "వోకల్ ఫర్ లోకల్" నినాదాన్ని మరలా నొక్కి చెప్పారు.

## ఇంటింటికి భగవద్గీత గ్రంథాల ప్రచారం

**భీమదేవరపల్లి ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):** భీమదేవరపల్లి మండలం ముస్తఫాపూర్ గ్రామంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ, సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం త్రైత సిద్ధాంత భగవద్గీత వాటి అనుబంధ గ్రంథాలను ఇంటింటికి దైవ జ్ఞాన ప్రచారం చేయడం జరిగింది. అనంతరం కమిటీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ. ఈ కార్యక్రమంలో ముఖ్య ఉద్దేశంలో భాగంగా శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామివారు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథంలోని శ్లోకాలను వచనాలను ప్రతి ఒక్కరికి సరళమైన భాషలో అర్థం అయ్యే విధానం గా రూపొందించడం జరిగింది అని అన్నారు. దైవ జ్ఞాన విశేషాల్లో భాగంగా







దేవాలయం సంప్రదాయాల్లో ఆత్మజ్ఞానం, తెలుగు పండుగల విశిష్టత, మరియు తెలుగు నెలల విశిష్టత, త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారముతో పాటు ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉన్నాయని ప్రజలందరూ దైవ జ్ఞానం గ్రంథాలను చదివి ఆచరణలో తెచ్చుకొని దైవ సన్నిధి మోక్షం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు సభ్యులు బాణాల రవీందర్ రెడ్డి, సతీష్ చారి, గోపికృష్ణ, తిరుపతి, రాంబాబు, రామస్వామి, రాహుల్, సిద్ధార్థ్, సంతోష్, నక్షత్ర, శ్రీదేవి, జ్యోతి, సరిత, చంద్రమ్మ, ప్రియాంక, పద్మ, అద్విత్రీయ, దివ్య, అవని, దైవ జ్ఞాన ప్రచారంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రిలో అరుదైన చికిత్స

**వరంగల్ సిటీ, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):**నగరంలోని ప్రభుత్వ ఆయుర్వేద



వైద్యశాలలో ఓ రోగికి అరుదైన చికిత్స నిర్వహించారు. ఆయుర్వేద వైద్యశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తుమ్మ మధు బృందం ఆధ్వర్యంలో శనివారం టీనో సైన వైటీస్ వ్యాధికి అగ్ని కర్మ చికిత్స నిర్వహించారు. 34 డివిజన్ శివనగర్ కు చెందిన సత్యనారాయణ ట్రిగ్గర్ ఫింగర్ టీనో సైను వైటీస్ అనే నరాల వ్యాధితో గత ఐదు మాసాల నుండి బాధపడుతున్నాడు. అల్లోపతి డాక్టర్లను సంప్రదించి ఎన్నో మందులు వాడిన ఫలితం లేదు. సర్జరీతో మాత్రమే ఈ వ్యాధి నయం చేయవచ్చని సూచించడం జరిగింది. ఈ వ్యాధి లక్షణం నరాల కదలిక ఆగిపోవడం, ఆ ప్రాంతంలో విపరీతమైన నొప్పి, వ్యాధి నివారణ నిమిత్తమై ఆయన ఆర్థోపెడిక్, జనరల్ సర్జన్ లను సంప్రదించగా ఆపరేషన్ చేయాలని వారు సూచించారని తెలిపారు. పేషంట్ ఖర్చుతో కూడుకున్న ఆపరేషన్ పై ఆసక్తి లేని అతను ఈ క్రమంలో వరంగల్ ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రిలో డాక్టర్ తుమ్మ మధును సంప్రదించగా టీనో సైను వైటీస్ వ్యాధిని అగ్నికర్మ అనే చికిత్స ద్వారా వారానికి ఒకటి చొప్పున ఆరు పర్యాయాలలో నొప్పి నయం చేసి కదలికలు తెప్పించవచ్చని భరోసా ఇవ్వడం జరిగింది. డాక్టర్ తో పాటు ఆయుర్వేదం వైద్యంపై నమ్మకంతో పేషంటు సరే అనడంతో డాక్టర్ పేషెంట్ కు చికిత్స ప్రారంభించిన రెండు సిట్టింగ్లలోనే ట్రిగ్గర్ ఫింగర్ కదలిక లేని చేతి వేలుకు కదలిక వచ్చి ఫ్రీ గా ఫ్లెక్సిబుల్ గా కదలిక ప్రారంభమైందనీ డాక్టర్ వెల్లడించారు. ఈ వ్యాధి లక్షణం కండరంలో వాపు దీని మూలంగా వేలు కదలికలు మందగిస్తాయి నొప్పి తీవ్రంగా ఉంటుంది చికిత్స అనంతరం కదలికలు ప్రారంభమై ఆరోగ్యంగా ఉన్నారు. ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులు మందులతో సాధ్యం కానివి ఆయుర్వేద వైద్యంలో ఖర్చు లేకుండా సాధ్యమవుతుందని నిరూపించబడింది. ఈ చికిత్సలో హౌస్ సర్జన్లు డాక్టర్ మేఘన, డాక్టర్ కేతన, డాక్టర్ శివాని డాక్టర్ హరినాథ్ పాల్గొన్నారు.

## విశ్వనాథ కాలనీలో కుంకుమ పూజ, మహా అన్నదానం

**వరంగల్ సిటీ, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):**నగరంలోని 41వ డివిజన్ శంభునిపేట విశ్వనాథ కాలనీలో శ్రీ అభయాంజనేయ స్వామి యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల ఉత్సవాలలో ఆదివారం కుంకుమ పూజ మరియు మహా అన్నదానం నిర్వహించారు. పురోహితులు జాగర్లపూడి కోటయ్య శర్మ ఆధ్వర్యంలో కాలనీ మహిళలచే లక్ష్మీ పూజ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిల్స్ కాలనీ సీఐ బొల్లం రమేష్ హాజరయ్యారు. మంగపేట తాహసిల్దార్ తోట రవీందర్ మరియు కాలనీల అధ్యక్షుడు కర్నె రవీందర్ లు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు విద్యాసాగర్, సత్యనారాయణ, వాసుదేవ్, సదానందం, నవీన్ రెడ్డి, రాజగోపాల్, సంపత్, రాజేష్, రాజేందర్ మరియు అభయాంజనేయ స్వామి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## గణనాథునికి ప్రత్యేక పూజలు

**పశుపతినాథ్ దేవస్థానంలో నవ యువసేన యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం**

**ఎల్కతుర్తి ఆగస్టు 31 (ప్రజా జ్యోతి):**ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామం శ్రీ పశుపతినాథ్ దేవస్థానం శివాలయంలో ఆదివారం నవ యువసేన యూత్ ఆధ్వర్యంలో శ్రీ విఘ్నేశ్వర స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసి స్వామివారి సన్నిధిలో కండువాలు కప్పుకొని ఆలయమునకు వచ్చినటు వంటి భక్తులందరికీ గ్రామస్తులందరికీ అన్నప్రసాద కార్యక్రమం(అన్నదానం) నిర్వహించారు. నవ యువసేన యూత్ సభ్యులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణపతి పూజా కార్యక్రమం నిర్వహించి తదుపరి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆలయ కమిటీ సభ్యులు ఆలయ అర్చకులు నవ యువసేన యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఎల్కతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా బొక్కల స్రవంతి



**భీమదేవరపల్లి ఆగస్టు 31 (ప్రజా జ్యోతి ):** ఎలుకతుర్తి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షురాలుగా మండలాల్లోని ముస్తాపూర్ , ముత్తారం గ్రామానికి చెందిన బొక్కల స్రవంతిని నియమించారు.వ్యవసాయ శాఖ శనివారం విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీకి ఎల్కతుర్తి మండలానికి చెందిన సుకినే సంతాజి చైర్మన్‌గా ఎంపిక కాగా, భీమదేవరపల్లి మండలానికి చెందిన బొక్కల స్రవంతి వైస్ చైర్మన్‌గా ఎంపికయ్యారు. స్రవంతి కరుడుగట్టిన కాంగ్రెస్ వాదిగా ఉంటూ, గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్తఫాపూర్ - ముత్తారం ఎంపీటీసీగా సేవలు అందించారు. కాంగ్రెస్ అధికారంలో లేకున్న కాంగ్రెస్ లోనే కొనసాగుతూ, నిబద్ధత గల కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్నారు. అలాగే కమిటీ సభ్యులుగా మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గనవేన కొమరయ్య, షేక్ హకీమ్ పాషా, మాలోత్ జగన్, కొత్తకొండ గ్రామానికి చెందిన జోడుమంతల వెంకటస్వామి , వంగర గ్రామంనుండిశ్రీరామోజ మొండయ్యలు నియమితులయ్యారు. వారి నియామకంపై మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి, వారికి సహాయపడే దిశగా నిష్పక్షపాతంగా పనిచేస్తామని కొత్తగా నియమితులైన చైర్మన్, వైస్ చైర్మన్ మరియు సభ్యులు స్పష్టం చేశారు.

# మాజీ ఎంపీపీ ని పరామర్శించిన ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకారి రమ్య రాజబాబు



**కాళేశ్వరం, ఆగస్టు 31.ప్రజాజ్యోతిః** మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ గుర్సింగ బాపుఇటీవల రోడ్డు ప్రమాదానికి గురికాగా ఆదివారం మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు లేతకారి రమ్య రాజబాబు. ఎస్సి సెల్ నాయకులు కొండగొర్ల సంతోష్ లు బాపును పరామర్శించారు. ఐటీ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆశీస్సులతో నిమ్స్ లో సర్జరీ చేసుకొని క్షేమంగా తన స్వగృహము నాగపల్లిలో ఈరోజు నేను ఇలా ఉన్నాను అంటే ఐటీ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శ్రీను బాబు ల పుణ్యమే అని వారు లేకపోతే నాకు జీవితం లేదన్నారు. తనను వారే దగ్గర ఉండి చూసుకున్నారని ఆర్థిక గా నాకు ఎలాంటి లోటు లేకుండా చూసుకున్నారని గురుసింగా బాపుఅన్నారు.జీవితాంతం శ్రీధర్ బాబు, శ్రీనుబాబు కు రుణపడి వుంటానని గురుసింగా బాపు తెలిపారు.

# ముదిరాజ్ ల కు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



**చిట్యాల( ప్రజా జ్యోతి) ఆగస్టు 31:** మ్యానిపెస్టోలో పెట్టిన ముదిరాజ్ హామీలను నెరవేర్చాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ యువజన విభాగం భూపాలపల్లి జయశంకర్ జిల్లా అధ్యక్షులు మారబోయిన ధనుంజయ ముదిరాజ్ అన్నారు. ఆదివారం ధనుంజయ ప్రెస్ నోట్ ద్వారా తెలుపుతూ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ముదిరాజులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో జాప్యం చేస్తుందని అన్నారు అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులకు ప్రభుత్వం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఇస్తామన్న స్థానాలను కేటాయించాలని డిమాండ్ చేశారు జడ్పీ చైర్మన్ స్థానాలు ఎంపీపీ జడ్పిటిసి ఎంపిటిసి మున్సిపల్ నగర పంచాయతీ మేయర్ స్థానాలను కేటాయించి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని. ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పిట్టల కేశవులు వర్కింగ్ ప్రెసిడెంట్ దార్ల ఆనంద్ తదితరులు ఉన్నారు.

# రాహుల్ గాంధీ భారత జాతికి క్షమాపణ చెప్పాలి

**బిజెపి మండల అధ్యక్షులు విష్ణు యాదవ్**

**రాహుల్ గాంధీ దిష్టిబొమ్మలు దగ్ధం**



**ప్రజా జ్యోతి ప్రతినిధి కొత్తపల్లి గోరి ఆగస్టు 31 ప్రభాతవార్త :** భారతదేశ ప్రధాని అయిన నరేంద్ర మోడీ తల్లిని దూషించిన లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ భారతజాతికి క్షమాపణ చెప్పాలని బిజెపి మండల అధ్యక్షులు సూదనబోయిన విష్ణు యాదవ్ డిమాండ్ చేశారు. ఇటీవల బీహార్లో రాహుల్ గాంధీ నిర్వహించిన కాంగ్రెస్ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోడీ, ఆయన తల్లి గురించి అసభ్యకరంగా నినాదాలు వినిపించబడ్డాయని ఆరోపిస్తూ శనివారం మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా విష్ణు యాదవ్ మాట్లాడుతూ ఇది వ్యక్తిగత అవమానం మాత్రమే కాకుండా, భారతీయ సంస్కృతిలో తల్లిని గౌరవించే విలువలకు అవమానమని అన్నారు. జాతీయ హోదాలో ఉండి తల్లిని అవమానించడం సిగ్గుచేటు అని అన్నారు. భారతజాతికి క్షమాపణ చెప్పుతూ మరోసారి ఇలాంటి మాటలు మాట్లాడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విష్ణు యాదవ్ తెలిపారు. దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిజెపి నాయకులు, స్థానిక పోలీసులు అరెస్టు చేసి సొంత పూచికతపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బొట్ల సుమన్, మండల ఉపాధ్యక్షులు జవ్వాజి ప్రభాకర్, బిజెపి జిల్లా నాయకులు నెల్లి వేణు, ఖరాబు బాబురావు, మాచపాక సతీష్, వంగరి రాంబాబు, దొంతుల నరేష్, జోరు వీరస్వామి, తుమ్మరపల్లి అనిల్, సూదన బోయిన చిన్నన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎరుకల పోరాట జెండా ఆవిష్కరణ

**జాతీయ అధ్యక్షులు వలిగి ప్రభాకర్**



**టేకుమట్ల ఆగస్టు 31 ప్రజాజ్యోతి న్యూస్:** మండలంలోని వెలిశాల గ్రామంలో టేకుమట్ల మండల ఏకలవ్య ఎరుకల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు కేతిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్రిమినల్ ట్రైబల్ యాక్ట్ ఎత్తివేసిన దినం ఆగస్టు 31పురస్కరించుకొని ఆదివాసిఎరుకల స్వీయ పోరాట జెండానుఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షులు వలిగి ప్రభాకర్,రాష్ట్ర అధ్యక్షులు దేవరాయి సాయిలు హాజరై ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాతీయ అధ్యక్షులు ప్రభాకర్ ఎరుకల పోరాట సమితి జెండాను ఆవిష్కరించారు.ఆనంతరం వారు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం వచ్చి 79సంవత్సరాలు గడుస్తున్న,ఆదివాసి, ఎరుకలజాతి73సంవత్సరాలు సుదీర్ఘంగా పోరాటం చేస్తున్న నేటివరకు మనజాతి అభివృద్ధి చెందలేదు అని అన్నారు.ఇన్ని సంవత్సరాలుగా దొరల పాలనలోఅణిచివేతకు గురైన మనము పోరాటాన్ని ఉధృతం చేయక తప్పదని కుల సంఘాలకుపిలుపునిచ్చారు.స్వాతంత్రం వచ్చినప్పటి నుండి నేటివరకుఎరుకలజాతికుటుంబంలోఏఒక్కరికిగుంటభూమిలేనిపరిస్థితిదాపురించిందన్నారు.నేటితరము విద్యావంతులైన మీరు ఇప్పటికైనా మేల్కొని సంఘంగా ఏర్పడి మనకు రావాల్సిన ప్రతి సంక్షేమ పథకాల కోసం ప్రజా ప్రతినిధులను, ప్రభుత్వఅధికారులను,ప్రజా ప్రభుత్వాన్ని ప్రశ్నించి కొట్లాడిమనకురావలసినఉద్యోగాలను,రుణాలను,3ఎకరాలభూమిని,ఇందిరమ్మ ఇండ్ల లాంటిసంక్షేమపథకాలలో మన వాటా కోసం పోరాడాలని సంఘానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రేవల్లి సదయ్య,జిల్లా అధ్యక్షులు కేతిరి రమేష్,జిల్లా ఉపాధ్యక్షులు మానుపాటి సదయ్య, జిల్లాప్రధాన కార్యదర్శి రేవెల్లి రాజేందర్, మండల ఉపాధ్యక్షులు మానుపాటి రవి, కోశాధికారి దుగ్యాల సారయ్య,కార్యదర్శి దుగ్యాల సమ్మయ్య, ప్రధానకార్యదర్శి దుగ్యాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కంటే అన్నదానం మిన్న.

**భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి ,ఆగస్టు 31:** భూపాలపల్లి పట్టణంలోని మంజూరు నగర్ లో గల జి.ఎం.ఆర్ నందనం వెంచర్ నందు గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజును పురస్కరించుకొని ,అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గండ్ర సుధాకర్ రెడ్డి మరియు విశిష్ట అతిధులుగా భూపాలపల్లి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్ గౌడ్, గణపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ రావు, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలబోజు శ్రీనివాస చారి హాజరై ,స్వామి వారిని దర్శించుకుని పాలకాయ సమర్పించి అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ కాలనీవాసులు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమం చాలా గొప్పది అని అభినందించి అన్ని దానాల కంటే అన్నదానం మిన్న అని తెలిపారు. అనంతరం భూపాలపల్లి పట్టణ సి . ఐ మాట్లాడుతూ మండపాల వద్ద ఎలాంటి అల్లర్లు జరగకుండా శాంతియుతంగా భక్తి పరవశంతో నవరాత్రులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముందు ఐదవ రోజును పురస్కరించుకొని మీనుగు రాజయ్య దేవేంద్ర, రెడ్డి ఓదెలు కళావతి, చిర్ర నరేష్ దంపతులు స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిఎంఆర్ నందనం అభివృద్ధి కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు మరియు అనేకమంది భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# ప్రధాని నరేంద్రమోడీ తల్లిపై అవమానకర వ్యాఖ్యలుసిగ్గుచేటు

## -నరేంద్రమోడీకి రాహుల్ గాంధీ బహిరంగ క్షమాపణ చెప్పాలి

## -బిజెపి మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజుగౌడ్

**టేకుమట్ల ఆగస్టు 31 ప్రజాజ్యోతి న్యూస్:** భారత్ ను ప్రపంచ విశ్వ గురువుగా చేయడమే లక్ష్యంగా రోజుకు 18 గంటల పాటు నిస్వార్థ సేవ చేస్తూ..దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంవైపు నడిపిస్తున్న ప్రధాని నరేంద్రమోడీ పై ఆయన తల్లి పై రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ నాయకులు అసభ్యకరమైన వ్యాఖ్యలను నిరసిస్తూ బిజెపి మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజుగౌడ్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధంచేశారు.నాగరాజుగౌడ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ బీహార్ రాష్ట్రంలో చేపట్టిన ఓటర్ అధికార్ యాత్రలో కాంగ్రెస్ నాయకులు ప్రధాని మోడీపై మరియు ఆయన తల్లిపై అభ్యంతరకరమైన రీతిలో వ్యాఖ్యలు చేయడం,వాటిని రాహుల్ గాంధీ ఖండించకపోవడం విష సంస్కృతికి నిదర్శనమన్నారు. విదేశీ విష సంస్కృతిలో పుట్టి పెరిగిన రాహుల్ గాంధీకి తల్లి విలువ ఏం తెలుస్తుందన్నారు. రాహుల్ గాంధీ ఓట్ల రాజకీయాల కోసం నరేంద్ర మోడీ తల్లిని సైతం రాజకీయాల్లోకి లాగి విషపుఆనందాన్ని పొందుతున్నాడన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నిరుపేద బీసీ కులానికి చెందిన వాడని, ఆయన తల్లి ఆయనను భారతదేశ విలువలతోపెంచిందని, మరి విదేశాల్లో పుట్టి పెరిగిన సోనియమ్మ రాహుల్ గాంధీకి నేర్పిన విలువలు ఇవేనా అంటూ నాగరాజుగౌడ్ ప్రశ్నించారు. రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేని ఆదర్శవంతమైన తల్లిని ఇలా తన స్వార్థం కోసం వాడుకునే రాహుల్ గాంధీ దిగజారుడుతనాన్ని భారతదేశ ప్రజలు



అసహ్యించుకుంటున్నారన్నారు.జరిగిన సంఘటనలకు రాహుల్ గాంధీ బాధ్యత వహించి వెంటనే ప్రధాని నరేంద్ర మోడీకి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ మరింతగా దిగజారుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ దిగజారుడుతనాన్ని ప్రజలుఛీకొడుతున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుయుక్తులు పన్నిన దేశ ప్రజలు బిజెపివైపేచూస్తున్నారని.ఇప్పటికైనా రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పకపోతే దేశ ప్రజలంతా ఏకమై కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో కలుపుతారని నాగరాజుగౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలప్రధాన కార్యదర్శులు గాజుల అజయ్,బండారి సమ్మయ్య,బిజెపి సీనియర్ నాయకులు కూర సురేందర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు కనికంటి వెంకటేష్ శ్రీపతి శివ,కన్నూరి సదయ్య,బొడ్డు రాజేందర్,చాటకోళ్ల తిరుపతి,శ్రీపతి రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించిన వారిపై కఠిన చర్యలు తప్పవు

## -వాహనాలను తనిఖీలు చేసిన ఎల్కతుర్తి పోలీసులు

**ఎల్కతుర్తి ఆగస్టు 31 (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ఎల్కతుర్తి సిఐ పులి రమేష్ ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్ ఆదేశాలతో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు వాహన తనిఖీలలో డ్రంక్ అండ్ డ్రైవ్ సరైన పత్రాలు లేని వాహనాలను హెల్మెట్ లేకుండా బండి నడిపే వారిపై వాహన తనిఖీలు చేపట్టారు ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు వాహనాలు యొక్క సరైన పత్రాలు కలిగి ఉండాలని మద్యం సేవించి వాహనం నడపరాదని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని తెలియజేశారు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని హెచ్చరించారు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన



చర్యలు తప్పవని హెచ్చరించారు వాహన తనిఖీలలో ఎస్సై ప్రవీణ్ కుమార్, ఏఎస్ఐలు కానిస్టేబుళ్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి భీమదేవరపల్లి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పాటు

## ఎల్కతుర్తి కి చైర్మన్ డైరెక్టర్లు ఎన్నిక

## ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా సుక్కినే సంతాజి. డైరెక్టర్లుగా గొడిశాల రాజయ్య గౌడ్. బచ్చు బాబురావు

**ఎల్కతుర్తి ఆగస్టు 31 (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు సుకినే సంతాజి మరియు కమిటీ డైరెక్టర్గా గొడిశాల రాజయ్య గౌడ్ మరియు సూరారం గ్రామానికి చెందిన బచ్చు బాబురావు ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చైర్మన్ సంతాజీకి డైరెక్టర్ రాజయ్య గౌడ్. బచ్చు బాబురావు వీరికి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందనలు తెలియజేస్తూ వారికి శాలువాతో సత్కరించి కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ టపాసులు కాల్చి బాణాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ పక్షాన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని ఈ అభివృద్ధికి సంక్షేమ సారథి మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆకాంక్షతో జరిగిందని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ డైరెక్టర్లు మాట్లాడుతూ, అన్ని విధాల సహకరించి మాకు అన్ని



విధాలా తోడు ఉండి నడిపించిన కాంగ్రెస్ పార్టీ అభిమానులకు కార్యకర్తలకు పేరు పేరునా రుణపడి ఉంటామని ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శనిగరపు వెంకటేష్ సాహూ గొడిశాల అర్జున్ గౌడ్. రిపోర్టర్ కందుకూరి మహేష్, కొత్తకొండ కుమారస్వామి గౌడ్, గొడిశాల వినయ్, ప్రదీప్ గౌడ్, సిక్స్ స్టార్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల కు ఉచితంగా మందులు పంపిణీ చేయాలి

## - సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్

**టేకుమట్ల ఆగస్టు 31 ప్రజాజ్యోతి న్యూస్:** మండలంలోని సోమనపల్లి



గ్రామంలోని గొర్రెల కాపరులను యాదవులను కలిసిన సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ వారిని కలిసి వివరాలు తెలుసుకొన్నారు.ప్రతి వర్షాకాల సీజన్లో గొర్రెలకు మేకలకు నట్టల మందు పంపిణీ చేసేది సొల్లురోగం, కుంటుడురోగం ప్రభుత్వ పశువుల ఆసుపత్రికి పోతే మందులు ఇచ్చేది కానీ ఇప్పుడు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.నిమోవిట్ ఇంజక్షన్ పశువుల కాళ్ల నొప్పులకు మంచిగా పని చేసేది దానిని ఇప్పుడు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.నియోజకవర్గంలో ఎక్కడ కూడా పంపిణీ చేసిన దాఖలు లేవన్నారు. నియోజకవర్గంలో పశువుల ప్రభుత్వ ఆసుపత్రులు సక్రమంగా పనిచేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు హాస్పిటల్ కి పోయిన పశువుల కాపరులకు ప్రైవేటు మెడికల్ స్టోర్స్ కు మందులు రాస్తున్నారు.ప్రభుత్వం నుంచి రావాల్సినటువంటి నట్టల మందు కానీ ఇతర రోగాల మందులు రావడం లేదన్నారు.తక్షణమే ప్రభుత్వం పశు వులకు సంబంధించిన సీజన్ వ్యాధులకు నట్టల మందుఇతర రోగాలకు మందులు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.అసుపత్రులకు విధులకు రాకుండా పశువుల కాపరులకు అందుబాటులో ఉండకుండా నిర్లక్ష్యం చేస్తున్న వైద్య సిబ్బందిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.తక్షణమే ప్రభుత్వము నుండి రావలసిన నట్టల మందు ఇతర రోగాలకు సంబంధించినటువంటి మందులను సకాలంలో అందుబాటులో ఉంచి పశువుల కాపరులను పశువుల ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం లేకపోతే పూర్తిస్థాయిలో పశువుల కాపర్లను సమీకరించి ఆందోళన చేస్తామని అన్నారు.వారి వెంట సిక్కుల సదయ్య, రవీందర్,రాజమల్లు పాల్గొన్నారు.

# క్షమాపణ చెప్పాలని దిష్టిబొమ్మ దహనం

**చిట్యాల( ప్రజా జ్యోతి) ఆగస్టు 31:** బిజెపి మండల అధ్యక్షులు బుర్ర



వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లి పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని బస్టాండ్ కూడలిలో దిష్టిబొమ్మ దహనం చేశారు. ప్రపంచ దేశాలలో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ప్రధాని నరేంద్ర మోడీ తల్లి పైన చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పేవరకు ఆందోళన చేపడుతామని రాహుల్ గాంధీ ఇంటి ముట్టడికైనా సిద్ధమని సందర్భంగా బిజెపి నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మైదానం శ్రీకాంత్ రావుల రాకేష్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు తీగల జగ్గయ్య సీనియర్ నాయకులు చెక్క నరసయ్య గుండ సురేష్ సదానందం గడనాల రవీందర్ మండల కార్యదర్శి చింతల రాజేందర్ అనప మహేష్ సారంగపాణి రమేష్ తీగల వంశీ ప్రభాకర్ ప్రవీణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజిరెడ్డి కుటుంబ సభ్యులకు అండగా ఉంటా

## కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం

**వర్ధన్నపేట. ఆగస్టు 31(ప్రజా జ్యోతి) :** ఇటీవల మృతి చెందిన పింగిలి



రాజిరెడ్డి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హామీ ఇచ్చారు. వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన పింగళి రాజి రెడ్డి ఇటీవల మృతిచెందాడు. ఆదివారం ఆయన దశ దిన కార్యక్రమానికి కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ముఖ్యఅతిథిగా హాజరై రాజిరెడ్డి చిత్ర పటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పింగళి రమేష్ రెడ్డి, ద్రోపతి శ్రీనివాస్ రెడ్డి, లెక్కల వాసుదేవ రెడ్డి, కరిమిళ్ల సంపత్ రావు, జెన్నపురెడ్డి దేవేందర్ రెడ్డి, ప్రభాకర్, ఎల్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కాళేశ్వరం ఆగస్టు 31 ప్రజా జ్యోతిః**
మండలంలోని కాళేశ్వరం సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారులు ఆదివారం ఒక ప్రకటనలు తెలిపారు. 33 కెవి లైన్ మరమ్మత్తుల దృష్ట్యా సోమవారం ఉదయం నుండి 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని కావున కాళేశ్వరం సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ ఒక ప్రకటన కోరారు.

## వినాయక స్వామికి ప్రత్యేక పూజలు

**పాల్గొని తీర్థ ప్రసాదాలు అందించిన టి ఆర్ ఆర్ ఎస్ అధ్యక్షులు హింగే భాస్కర్.**



**ఎల్కతుర్తి ఆగస్టు 31 (ప్రజా జ్యోతి)ః**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సూరారం గ్రామంలో నవ శక్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సూరారం గ్రామంలో వినాయక మండపంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షులు హింగే భాస్కర్ పాల్గొని అనంతరం ఆయన మాట్లాడుతూ. ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని పంటలు బాగా పండాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలపై విగ్నేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు పూజా అనంతరం గ్రామస్తులతో భక్తిశ్రద్ధలతో భజన ఆటపాటలతో ఎంతో వైభవంగా కోలాటాలతో పాల్గొనడం జరిగింది. అలాగే నవశక్తి యూత్ అసోసియేషన్ యూత్ నాయకులు ఏకత్వంగా కలిసి హింగే భాస్కర్ కు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అసోసియేషన్ యూత్ నాయకులు ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని చేస్తున్నందుకు భాస్కర్ చాలా అభినందించారు. తద్వారా గ్రామస్తులందరికీ అన్నదాన కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో సిద్దు రావు, ఆనంద్, ప్రశాంత్, తిరుమల్, గణేష్, పవన్ కళ్యాణ్, దినేష్ రావు, రాజు చారి, విష్ణు, అజయ్, గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల రిజర్వేషన్ బిల్లు ఆమోదం పట్ల హర్షం

**- మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు, అయినవోలు దేవస్థానం డైరెక్టర్ బందెల వెంకన్న**



**పర్వతగిరి, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి)ః**అసెంబ్లీ రిజర్వేషన్లు కాప్ ఎత్తివేస్తూ,బిసిలకు 42 శాతం స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు అమలు చేసేందుకు బిల్లు ఆమోదం పట్ల పర్వతగిరి మండల బీసీ సెల్ అధ్యక్షులు మరియు అయినవోలు దేవస్థానం డైరెక్టర్ బందెల వెంకన్న హర్షం వ్యక్తం చేశారు. బీసీ బిల్లు ఆమోదానికి కృషిచేసిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేకి, లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కి, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కి మంత్రి వర్గానికి ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజుకి ధన్యవాదాలు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల గురించి పట్టించుకోక పోయిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని దృఢ సంకల్పంతో శాసనసభలో ఆమోదించింది. గతంలో పాలించిన వారు బీసీలను పట్టించుకున్న పాపాన పోలేదు. బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించిన కాంగ్రెస్ పార్టీని రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, బీసీ సమాజం మొత్తం కాంగ్రెస్ పార్టీని ఎప్పటికీ మరిచిపోలేమని, బీసీలంతా కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామని తెలిపారు.

## శ్రీకృష్ణ యాదవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు



**నెక్కొండ ఆగస్టు 31 (ప్రజాజ్యోతి)ః**
వరంగల్ జిల్లా, మండలంలోని హనుమాన్ బజార్ ప్రాంతంలో శ్రీకృష్ణ యాదవ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు పూజా కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కొమ్ము మానస రమేష్ యాదవ్, గంద్రకోట భవాని నరేందర్ యాదవ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాంప్రదాయ దుస్తులు ధరించి వారు చేసిన పూజలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ పూజ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. గణపతిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. కమిటీ సభ్యులు ఉత్సవాలను విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నారు. ఈ ఉత్సవాలు భక్తిపారవశ్యంతో నిండిపోయాయి. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

## మిత్ర యూత్ ఆధ్వర్యంలో గణపతి ఉత్సవాల్లో మహా అన్నదానం

**- హాజరైన ములుగు ఎస్సై వెంకటేశ్వరరావు**





**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
ములుగు జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కాలనీలో మిత్ర యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మిత్ర యూత్ అధ్యక్షుడు వర్ష-వినాయక్ ఆధ్వర్యంలో ఆదివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ములుగు ఎస్సై వెంకటేశ్వరరావు హాజరై అన్నదానకార్యక్రమం ప్రారంభించారు.అనంతరం ఎస్సై మాట్లాడుతూ..అన్ని దానాల్లో కల్లా అన్నదానం గొప్ప దానమని అన్నారు. అనంతరం ఎస్సైవెంకటేశ్వర రావు గణనాధుడికి ప్రత్యక్ష పూజలు నిర్వహించారు. అన్నదానం ఏర్పాటు చేసిన వారిని అభినందించారు. ఇలాగే ప్రజలు సేవ కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు,భక్తులు, యూత్ సభ్యులు వినాయక్,వెంకటేష్,భరత్ శ్రావణ్,కిషోర్,శరత్,బద్రి, రాజు,నరేష్,రంజిత్,ప్రదీప్, అజయ్,సందీప్,డాక్టర్ రాహుల్,పొలం శ్రావణ్, సోను,పవన్,జస్వంత్,ప్రవీణ్,నవీన్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రేగొండ మండల కేంద్రంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన భాజపా శ్రేణులు



**ప్రజాజ్యోతి ప్రతినిధి రేగొండ ఆగస్టు 31ః**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రధాన రహదారి పై రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిశిదర్ రెడ్డి మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్న%శీ%పెల్లి పాపయ్య పాల్గోన్నారు.వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ తల్లిని దూషించిన రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలి అని రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను అంబేద్కర్ సెంటర్లో దగ్ధం చేయడం జరిగినది.రాహుల్ గాంధీ వ్యాఖ్యలు కేవలం నరేంద్ర మోడీ తల్లిని మాత్రమే కాదు ఇది అందరి తల్లుల్ని అవమానించినట్లు గా భావిస్తున్నారు,ఇది దేశంలో అందరు మహిళల నీ కించపరచడమే,రాహుల్ వ్యాఖ్యలు మహిళలకు పట్ల ఆయనకి ఉన్న గౌరవం తెలియజేస్తుంది,రాజకీయంగా మోడీజీని ఎదుర్కొనలేక చౌకుబారు వ్యాఖ్యలు మోడీజీ తల్లిని దూషించే నీచ స్థాయికి దిగజారిన రాహుల్ గాంధీ తక్షణమే మోడీజీకి మహిళలకి క్షమాపణ చెప్పాలని లేని యెడల మహిళలు ఎక్కడ రాహుల్ గాంధీని దేశంలో తిరగనివ్వరని హెచ్చరిస్తున్నాం,కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాన్ని ఎండగడతాం,రాహుల్ క్షమాపణ చెప్పేవరకు పోరాటం ఆగదు అని పేర్కొన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతి రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శులు తాటికంటి రవి కిరణ్, పెండ్యాల రాజు,జిల్లా ఐటీ సెల్ నాయకులు సూదటి వేణు,శాయంపేట మండల అధ్యక్షులు రామకృష్ణ,మండల ప్రధాన కార్యదర్శులు దయ్యాల కిరణ్, తూర్పటి మల్లేష్, మండల నాయకులు సత్తెనపల్లి శ్రీధర్ మండల ఉపాధ్యక్షులు సర్వ కుమార్,శివకృష్ణ,గుర్రాల రఘు మండల కార్యదర్శి మొగుళ్ళ నరహరి, బిజేవైయం నాయకులు గుర్రం రమేష్ ,గుండెకారి గణేష్, బూత్ అధ్యక్షులు చల్లా విక్రమ్, నేరెళ్ళ శంకర్,తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొనడం జరిగినది.

## ఘనంగా ఉద్యోగ విరమణ సన్మానం



**నర్సంపేట/ఆగస్టు 31( ప్రజాజ్యోతి):** నర్సంపేట ద్వారకా కన్వెన్షన్ హాల్లో పొలిటికల్ సైన్స్ లెక్చరర్ వెంకటయ్య సార్ ఉద్యోగ విరమణ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఘన సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ %-% వెంకటయ్య సార్ తమకు విద్యాబోధనతో పాటు జీవిత విలువలు, సామాజిక బాధ్యతలను కూడా నేర్పారని, ఆయన శిక్షణతోనే తమ కెరీర్‌లో ఉన్నత స్థాయికి చేరుకున్నామని కృతజ్ఞతలు తెలిపారు.అంతేకాక సార్ సేవలు మరువలేనివని, విద్యారంగానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, సహచర ఉపాధ్యాయులు, స్నేహితులు పాల్గొన్నారు.

## తెలంగాణ బంజారాలకు ఎస్టీ హోదా రాజ్యాంగబద్ధమే

**రిటైర్డ్ ఎంఈఓ మాలోత్ దేవా జాదవ్.**

**నల్లబెల్లి ఆగస్టు 31 (ప్రజా జ్యోతి ):** తెలంగాణలో సుగాలి, బంజారా, లంబాడీ, యానాది, ఎరుకల వర్గాలకు ఎస్టీ హోదా పూర్తిగా రాజ్యాంగబద్ధమని రిటైర్డ్ ఎంఈఓ యం. దేవా జాదవ్ స్పష్టం చేశారు. సోయం బాబురావు వ్యాఖ్యల నేపథ్యంలో కొందరు సుప్రీం కోర్టును ఆశ్రయించినప్పటికీ వాస్తవానికి వీరు చట్టబద్ధంగానే ఎస్టీ జాబితాలో ఉన్నారని ఆయన గుర్తు



చేశారు.1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుతో సుగాలి, బంజారా, లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చినా, అప్పటి హైదరాబాద్ రాష్ట్రంలో వీరిని చేర్చలేదని తెలిపారు. ఈ అన్యాయంపై 1956 నుండి 1976 వరకు నిరంతర పోరాటం సాగించగా తెలంగాణ ప్రాంత ప్రజాస్వామ్య ఒత్తిడి ఫలితంగా అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపిందని వివరించారు. దాని ఆధారంగా కేంద్రం 76వ రాజ్యాంగ సవరణచేసి తెలంగాణ సుగాలి, బంజారా, లంబాడీ, యానాది, ఎరుకల వారిని ఎస్టీ జాబితాలో చేర్చి రిజర్వేషన్లు 4 శాతం నుండి 6 శాతానికి పెంచిందని పేర్కొన్నారు.రాజ్యాంగబద్ధంగా చేర్చిన వర్గాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించడం అసాధ్యమని రిజర్వేషన్లు సామాజిక, ఆర్థిక, విద్యా రంగాల్లో అభివృద్ధి కోసం కల్పించబడినవని ఆయన అన్నారు. కొందరి అనుచిత చర్యల వలన వర్గ పోరు రావచ్చని హెచ్చరించిన ఆయన రిజర్వేషన్ల రక్షణ కోసం అన్ని వర్గాలు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.జై బంజారా, జై సేవాలాల్" అంటూ ముగించారు.

## గోల్డ్ లోన్ ఇన్సూరెన్స్ రూ.1.50 లక్షల చెక్కు అందజేత

**పరకాల, ఆగస్టు 31, (ప్రజా జ్యోతి):**పరకాల పట్టణంలోని కీర్తనా ఫన్ సర్వ్ గోల్డ్ లో ఆకుల రాజు అనే కస్టమర్ అవసరాల నిమిత్తం గోల్డ్ లోన్ తీసుకున్నారు. ఆ సమయంలో ఆయనకు ఇన్సూరెన్స్ పాలసీ జోడించి ప్రీమియం కూడా వసూలు



చేశారు. అయితే దురదృష్టవశాత్తు ఆయన గత జూన్ 22న ఆకస్మిక మరణం చెందారు.ఇన్సూరెన్స్ పాలసీ కింద నామినీ అయిన ఆయన భార్య ఆకుల రమకు రూ. 1,50,000 రూపాయల చెక్కును మంగళవారం సంస్థ మేనేజర్ ఫర్మ శ్రీకాంత్, ఆపరేషన్ మేనేజర్ నరేష్, రమ్య, రాజేష్, పవన్ తదితరుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ కస్టమర్ల భద్రత కోసం ప్రతి గోల్డ్ లోన్ తో ఇన్సూరెన్స్ తప్పనిసరిగా జోడిస్తున్నాం. అనుకోని ప్రమాదాల్లో కుటుంబాలకు ఇది ఆర్థిక భరోసా కలిగిస్తుంది అని తెలిపారు.

## క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న దామెర రాకేష్ కు ఆర్థిక సహాయం అందించండి



**చిల్పూర్, ఆగస్టు 31 ( ప్రజాజ్యోతి):** జనగామ జిల్లా చిల్పూర్ మండలం మల్కాపురం గ్రామం దామెర రాకేష్ రెండు సంవత్సరాల నుండి నుండి రక్త కణాల సంబంధిత క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. రాకేశ్ తండ్రి వీరస్వామి దంపతులు కౌలు రైతులు, రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబం. రాకేశ్ కూడ హైదారాబాద్ లో ఒక కంపెనీలో వర్కర్ గా పని చేసేవాడు, ఈ క్రమంలో విధి వక్రీకరించింది, ఈ వ్యాధి వచ్చిన సమయంలో,వెన్నముక దగ్గర రక్తం గడ్డకట్టడం వల్ల అది వెన్నుపామును కుదించింది. తద్వారా అతని కాళ్ళు పక్షవాతానికి గురయ్యాయి. బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్‌లో చేరడం జరిగింది. తెలంగాణ ప్రజలం కాబట్టి ఈ జబ్బు కి ఆరోగ్యశ్రీ వర్తించదని వైద్యులు చెప్పారు. కేవలం ఒక వారంలో 10 లక్షలు ఖర్చు అయింది. డబ్బు లేకపోవడంతో మేము అతన్ని నిమ్స్ హైదరాబాద్‌కు తరలించాము. ఎల్ ఓ సి ద్వారా 3 లక్షలు సమకూరాయి.అయినా కూడా 6 నెలల వ్యవధిలో చికిత్స కోసం 10 లక్షలు చెల్లించల్సి వచ్చింది. చివరికి అతనికి క్యాన్సర్ నయమైంది. కానీ వెన్నుపాము మరియు కాళ్ళు కోలుకోలేదు. ఫిజియోథెరపీ కోసం మళ్ళీ 5 లక్షలు ఖర్చు చేశాము. కొంత మెరుగుదల కనిపించింది. కానీ అది పూర్తి స్థాయిలో 30% మాత్రమే రికవరీ. ఇప్పుడు అతనికి రోబో టెక్నాలజీ మరియు నరాల ఇంజెక్షన్ ద్వారా మెరుగైన చికిత్స అవసరం అని డాక్టర్లు చెబుతున్నారు, దీనికి సుమారు 6 లక్షలు ఖర్చు అవుతుంది అని అంచనా చెప్పారు. మేము ఇప్పటివరకు చేయించిన వైద్య కోసం ఖర్చు చేసిన డబ్బు అంతా అప్పుల తెచ్చినవే, ఎందుకంటే మాకు ఊర్లో ఇల్లు తప్ప ఇతర ఆస్తులు ఏమీ లేవు. కాబట్టి రాకేష్ కి మెరుగైన వైద్యము కోసం ఆర్థిక సహాయం అందించాలని వేడుకుంటున్నాను.దాతలు స్పందించాల్సిన నంబర్ 9573875020.రాకేష్ దావెంర (అకౌంట్ నెంబర్)43538891064 ఐ ఎఫ్ ఎస్ సి. (ఎస్ బి ఐ ) 0021514 మరియు ఫోన్ పే నెంబర్ 9573875020 ( దామెర రాకేష్)

## మల్లంపల్లి గురుకుల విద్యార్థుల దాడిలో ప్రిన్సిపాల్ ను ఎఫ్ఐఆర్ లో చేర్చాలి

**- రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఎమ్మార్పీఎస్**

**- ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ ములుగు జిల్లా ప్రచార కార్యదర్శి,కాడపాక శ్యామ్ మాదిగ**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా మల్లంపల్లి గురుకుల విద్యార్థుల దాడిలో ప్రిన్సిపాల్ ను ఎఫ్ఐఆర్ లో చేర్చాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ ములుగు జిల్లా ప్రచార కార్యదర్శి,కాడపాక శ్యామ్ మాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్/మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎంఎస్పీ)జిల్లా కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ మాట్లాడుతూ..ములుగు జిల్లా మల్లంపల్లి మండలం లో గత ప్రభుత్వం ఒకరోజు రాత్రికి రాత్రి అక్రమంగా మంగపేట మండల కేంద్రం నుండి మల్లంపల్లికి తరలించుకెళ్లి ఏర్పాటు చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గురుకులపాఠశాల/కళాశాలలలో ఈనెల 27వ తేదీ రోజున రాత్రి మల్లంపల్లి గురుకుల విద్యార్థులపై సీనియర్ విద్యార్థుల దాడి విషయంలో ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలో ఉన్న గురుకులం జైలులు,శవపంచనామా,శవ పరీక్షలు చేసే గదులను పోలినట్లుగా ఉందని అన్నారు.ఆవిధంగా జరిగిన దానికి బాధ్యత వహిస్తూ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అంకయ్యను ఎఫ్ఐఆర్ లో చేర్చాలని డిమాండ్ చేశారు.ఇంటర్ సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులపై దాడికి పాల్పడినప్పటికీ ఆ పరిస్థితి రావడానికి కారణమైన ప్రిన్సిపాల్ అంకయ్య పూర్తిబాధ్యులుగా నిజా నిర్ధారణ కమిటీ నిర్ధారణకు వచ్చిందని, వెంటనే ములుగు జిల్లా ఎస్పీ మల్లంపల్లి గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ అంకయ్యను ఎఫ్ఐఆర్ చేర్చాలని ములుగు జిల్లా పోలీసు యంత్రాంగానికి విజ్ఞప్తి చేశారు.ఈవిషయమై ఎమ్మార్పీఎస్ విద్యార్థి సంఘాల బృందం జిల్లా కలెక్టర్ ను సంప్రదించింది. ఎమ్మార్పీఎస్ బృందం సైతం కళాశాలను సందర్శించింది. నేటికీ,దాడి జరిగిన రోజు సైతం గురుకులంలో సంబంధిత ప్రిన్సిపాల్ లేరు. విద్యార్థులపై దాడి జరిగిన రాత్రి లేరు.విద్యార్థులపైన దాడి జరిగి తల్లిదండ్రులు బాధపడుతున్న సందర్భంలో కూడా ప్రిన్సిపాల్ అక్కడ ఉండడం లేదు.నేడు లేకపోవడం ఎంత బాధ్యతగా ఉన్నాడో ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు అధ్యాపకులు రాజకీయ పార్టీల మేధావులు ఒకసారి ఆలోచన చేసి ప్రిన్సిపాల్ ను ఎఫ్ఐఆర్ లో చేర్చాలని డిమాండ్ చేశారు.నేటితరం విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన రాజ్యాభివృద్ధి ఏర్పాటు చేసుకుందామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మండల ఇంచార్జి, ఎమ్మార్పీఎస్ మహాజన సోషలిస్ట్ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు మరాటి రవీందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ వెంకటాపూర్ మండల అధ్యక్షుడు లింగ స్వామి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి నిమజ్జనం డీజేలకు అనుమతి లేదు

**- వెంకటాపూర్ ఎస్సై చల్లా రాజు**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** గణేష్ ఉత్సవాల్లో డీజేలకు ఎలాంటి అనుమతులు లేవని డీజేలను పూర్తిగా నిషేధం విధించినట్లు వెంకటాపూర్ ఎస్సై చల్లా రాజు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..వెంకటాపూర్ మండలంలో గణేష్ మండప నిర్వాహకులు ఎట్టి పరిస్థితుల్లో డీజేలను ఏర్పాటు చేయరాదని, డీజేలు పెట్టుకుంటే ఓనర్స్ పై,ఆపరేటర్స్ పై కేసులు నమోదు చేస్తామన్నారు. మండపాల వద్ద సీసీ టీవీలను ఏర్పాటు చేస్తే మంచిదని,మండపాల వద్ద ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లు,ఫైర్ సేఫ్టీపరికరాలు అందుబాటు లో ఉంచుకోవాలని, ఎమర్జెన్సీ పరిస్థితుల కోసం హెల్ప్ లైన్ నెంబర్లు కనిపించేలా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా,గణేష్ మండపాల వద్ద సందర్శించే మహిళల పై,యువతులపై ఈవ్ టీజింగ్ జరగకుండా చూడాలని,అనుమతి లేకుండా డీజేలు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మున్నూరు కాపు పటేల్స్ ఆధ్వర్యంలో మహాఅన్నదానం

## ముఖ్యఅతిథిగా ఎస్సై మహేందర్

**నెక్కొండ ఆగస్టు 31 (ప్రజా జ్యోతి):**
నెక్కొండ మండల కేంద్రంలో మున్నూరు కాపు పటేల్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమానికి నెక్కొండ ఎస్ఐ మహేందర్ ముఖ్య అతిథిగా హాజరై, అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు పటేల్స్ అధ్యక్షులు బైరు నర్సయ్య, ఉపాధ్యక్షులు బైరు విజేందర్, పోశాల వెంకన్న, కోశాధికారి ఎడ్ల వెంకన్న, కార్యదర్శులు ఎడ్ల రాజు, ఖైరు రజనికాంత్, గోలి రంజిత్, సలహాదారులు బండి శివకుమార్, సూదనపు ఉపేందర్, నాయిని అశోక్ , దేవుల పెల్లి సుధాకర్,



బైరు సతీష్, గౌరవ సలహాదారులు ఖైరు కుమారస్వామి, బొల్లం బుచ్చిరాములు, గణపతి నవరాత్రి ఉత్సవాల బాధ్యులు బైరు వెంకటట్, భైరు సురేష్‌తో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.

# నల్లబెల్లి మండలంలో ఫ్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభం

## ఎంఈఓ ఎం.అనురాధ

**నల్లబెల్లి ఆగస్టు 31( ప్రజా జ్యోతి ):**
ప్రస్తుత విద్యా సంవత్సరానికి గాను నల్లబెల్లి మండలంలో మూడు పాఠశాలలో పూర్వ ప్రాథమిక తరగతులు నిర్వహించడానికి జిల్లా నుండి అనుమతులు వచ్చాయని మండల విద్యాశాఖ అధికారి ఎం. అనురాధ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. మూడు పాఠశాలలు అనగా యుపిఎస్ లంకాలపల్లి. పిఎస్ రామతీర్థం. పిఎస్ రంగాపురం. పాఠశాలలలో ప్రీ ప్రైమరీ ఏర్పాటు చేసినందుకుగాను ఒక ఇన్స్ట్రక్టర్ తో పాటు ఒక ఆయా పోస్ట్ కు




మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులకు ఆహ్వానం కోరుతున్నట్లుగా తెలిపారు.ఇన్స్ట్రక్టర్ కి విద్యార్హతలు ఇంటర్మీడియట్.ఆయా పోస్ట్ కి అప్లై చేసే అభ్యర్థులకి విద్యా అర్హతలు ఏడవ తరగతి పాస్ అయి ఉండాలని తెలిపారు దరఖాస్తు చేసుకునే వారు తమ యొక్క పూర్తి వివరాలను మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం లో సెప్టెంబర్ 6 వ తేదీ సాయంత్రం నాలుగు గంటల లోగా అందజేయాలని తెలియజేసినారు.

# గణపతి నవరాత్రి ఉత్సవ మండలు లకు 40 వేల విరాళం

## అందించిన తోరూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్

**రాయపర్తి ఆగస్టు 31 ప్రజా జ్యోతి:**
పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశశ్విని ఝాన్సీ రేడ్డి,టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారంరాయపర్తి మండలం, ఏ కే తండా లోగణపతి నవరాత్రి ఉత్సవాలసందర్భంగా..స్వామివారి మండపాల దగ్గరికి వెళ్లి, ఏకే తండా పరిధిలోని 14 గణపతి ఉత్సవ కమిటీ యూత్ అసోసియేషన్ సభ్యులకు ????,?????? రూ,,విరాళంగా అందించిన తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ ఈ సందర్భంగా జాటోత్ హమ్యా నాయక్ మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలకు విరాళము అందిన్ చట్టంచడం చాలా సంతోషంగా ఉందని,ఉత్సవ నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించాలని కోరారు,ఈ కార్యక్రమంలోఏకే తండా



గ్రామ పార్టీ అధ్యక్షుడు హలవత్ ఈర్య నాయక్,మండల పార్టీ సీనియర్ నాయకుడు భాధ్యా నాయక్ ఏకే తండా మాజీ సర్పంచ్ హలవత్ సోమ స్థానిక నాయకులు తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాజ్యోతి ప్రతినిధి రేగొండ ఆగస్టు 31:**
రేగొండ మండలంలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను జిల్లా కాంగ్రెస్ శ్రేణులు,ప్రజా ప్రతినిధులు ఆదివారం సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు,కాంగ్రెస్ శ్రేణులు ముందుగా మండలంలోని పెద్దపల్లి గ్రామంలో అనారోగ్యంతో మరణించిన సకినాల నరసయ్య కుటుంబ సభ్యులను కలిసి మృతి చెందిన వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.అలాగే భాగీర్తిపేట గ్రామంలో అనారోగ్యంతో మరణించిన పెరుమాండ్ల రాయ మల్లమ్మ కుటుంబ సభ్యులను దుంపిల్లపల్లి గ్రామంలో గుండెపోటుతో మరణించిన చింతకుంట్ల రమణారెడ్డి కుటుంబ సభ్యులను కలిసి, వారి కుటుంబ సభ్యుల ను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ రాష్ట్ర నాయకులు నాయినేని సంపత్ రావు,రేగొండ ఉమ్మడి మండల పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు,జిల్లా నాయకులు మోడం ఉమేష్ గౌడ్ రాష్ట్ర బీసీ కోఆర్డినేటర్ సభ్యులు తాళ్ల పెల్లి దామోదర్ గౌడ్,మాజీ ఎంపిటిసి



మైస బిక్షపతి,మండల నాయకులు పెరుమండ్ల తిరుపతి గౌడ్,శ్రీపతి సంతోష్ గౌడ్,పెండల ఉపేందర్,తాళ్లపల్లి రామన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో మహా అన్నదానం



**పరకాల, ఆగస్టు 31, (ప్రజా జ్యోతి):**
గణపతి నవరాత్రుల శుభసందర్భంగా పరకాల పట్టణంలోని భూపాలపల్లి రోడ్డు ఆటోనగర్ లో మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో రఘుపతి, రాజు లు భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గణనీయ సంఖ్యలో భక్తులు ఈ మహా అన్నదానంలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ప్రతి ఒక్కరికి ఆహారం పంచుతూ భక్తులందరికీ సంతృప్తి కలిగించేలా మెకానిక్ యూనియన్ సభ్యులు అన్నదాన సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. అన్నదానం చేయడం గొప్ప పుణ్యకార్యమని, భక్తులకు సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. స్థానిక ప్రజలు, భక్తులు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు. గణపతి నవరాత్రుల ఆధ్యాత్మిక శోభను మరింత విస్తరింపజేసేలా ఈ మహా అన్నదానం నిలిచింది. ఈ కార్యక్రమంలో ఏకు కిరణ్, అల్లం సురేష్, ఏకు కర్ణాకర్, తోట రవీందర్, అనిల్, రాజేందర్, దినేష్, రవి, మోరే పాణి,మోరే రమేష్, ఏకు రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రేస్ సేవాదళ్ జెండా పండుగ

## బొచ్చు చందర్




**పరకాల, ఆగస్టు 31, (ప్రజా జ్యోతి):**
కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డి ల ఆదేశాల మేరకు ప్రతినెల చివరి ఆదివారం జెండా ఆవిష్కరించడం జరుగుతుంది. ఇందులో బాగంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్ జెండా పండుగ నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు నెట్టే బాలరాజు, జిల్లెల కృష్ణమూర్తి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం అధ్యక్షులు తాళ్లపల్లి రాజు, కాంగ్రెస్ సేవాదళ్ ఇన్స్ట్రక్టర్ పల్లపు యాదగిరి, హనుమకొండ రాజేందర్ ఎక్స్ కార్పొరేటర్ సోమయ్య చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి, గుండబోయిన సాంబయ్య, భరత్ యాదవ్ బొచ్చు అనిల్, తాటికొండ ప్రసాద్, బొచ్చు రాజు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా చిల్మోజు రాజు చారి

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 31:** విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యక్షుడిగా చిల్మోజు రాజు చారి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోజు బిక్షపతి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పై ఉన్న నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి సంఘం బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని రాజు అన్నారు.తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోజు బిక్షపతి, జిల్లా అధ్యక్షుడు ఆకునూరి సతీష్ చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి వీణవంక శ్రీనివాస్ చారి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రంగాచారి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జై హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం



ప్రజా జ్యోతి ప్రతినిధి కొత్తపల్లి గోరి ఆగస్టు 31:మండల కేంద్రంలోని జై హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి మహా అన్నదాన కార్యక్రమం యూత్ సభ్యులు నిర్వహించారు.

సుమారుగా 200 మందికి అన్నదానం నిర్వహించారు.

## ఛాలెంజ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం



**ప్రజాజ్యోతి ప్రతినిధి కొత్తపల్లి గోరి ఆగస్టు31:** కొత్తపల్లి గోరి మండల కేంద్రంలో ఛాలెంజ్ యూత్ ఆధ్వర్యంలో గణపతి వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల ఎస్సై సాకాపురం దివ్య ప్రారంభించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భవంతుడి ఆశీస్సులు మండల ప్రజలపై ఉండాలని ఆమె కోరుకున్నారు. అనంతరం యూత్ సభ్యులు ఎస్సై ను శాలువాతో సన్మానించారు.

## గణనాయకునికి ఘనమైన భజన

**-రామాలయం శ్రీరామ భక్త జన భజన మండలి ఆధ్వర్యంలో**



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 31:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రం మెయిన్ రోడ్ లో పెట్రోల్ బంక్ సమీపంలో గల గణపురం వినాయక మండలి కమిటీ నిర్వహిస్తున్న గణేశుని నవరాత్రి ఉత్సవాలో భాగంగా మండల కేంద్రంలోని రామాలయం శ్రీరామ భక్తజన భజన మండలి ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఘనంగా భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులైన బూర రాజగోపాల్ గౌడ్, తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్,బొద్దుల మొగులయ్య,మాదాసు మొగిలి, భటిక స్వామి,ఉయ్యాల బిక్షపతి, పాండవుల భద్రయ్య, కమ్మరి సదయ్య,దయ్యాల భద్రయ్య, మాదాసు అర్జున్, తాళ్లపల్లి హర్ష తదితరులు పాల్గొన్నారు. వారికి గణపురం వినాయక మండలి కమిటీ కృతజ్ఞతలు తెలిపింది.

## బీసీ బిల్లు ఆమోదం పట్ల హర్షం



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 31:** అసెంబ్లీలో రిజర్వేషన్ల కాప్ ఎత్తివేస్తూ బిసి లకు 42శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేసినందుకు బిల్లు ఆమోదించిన సందర్భంగా భూపాలపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి భువన సుందర్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం 50 శాతం పరిమితి రిజర్వేషన్లు అమలు చేసి బీసీలకు అన్యాయం చేశారని.కామారెడ్డి డిక్లరేషన్ లో లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎలక్షన్ సందర్భంగా ఇచ్చిన వాగ్దానం నెరవేరుస్తున్నందుకు, అమలు పిలుస్తున్నాం దుకు కృతజ్ఞతలు తెలిపారు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు మంత్రి వర్గానికి,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ,భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భూపాలపల్లి డిసిసిఅధ్యక్షులు అయితే ప్రకాష్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలుపుతూ బిసి సమాజం తరపున హర్షం వ్యక్తం చేశారు.

# నల్లబెల్లి మండలంలో యూరియా కోసం రైతుల ఆందోళన

**- రైతులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది**



**నల్లబెల్లి, ఆగస్టు 31 (ప్రజా జ్యోతి ):** నల్లబెల్లి మండలంలో యూరియా కొరతతో రైతుల ఇబ్బందులు తీవ్రరూపం దాల్చాయి. ఆదివారం ఉదయం నుంచి పీఏసీఎస్ కేంద్రాల వద్ద రైతులు క్యూల్లో నిలబడి ఇబ్బంది పడగా మేడిపల్లి పీఏసీఎస్ వద్ద గొడవ జరగడంతో సిబ్బంది తాళం వేసి వెళ్లిపోవడం రైతులను నిరాశకు గురిచేసింది. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి రైతులను పరామర్శించి అధికారులను చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు కూపన్లు జారీ చేశారు. నల్లబెల్లి పీఏసీఎస్ కు వచ్చిన 440 బస్తాలు సరిపోకపోవడంతో వందలాది మంది రైతులు ఆందోళనకు దిగగా, ఎస్సై గోవర్ధన్ చొరవతో ఉద్రిక్తత సద్దుమణిగింది. యూరియా అందక పంటలు ఎండిపోతున్నాయని, ప్రభుత్వ హామీలు వాస్తవానికి విరుద్ధమని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రైతులకు సరిపడా యూరియా అందించాలి

**గణపురం పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి**




**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 31:** రాష్ట్రంలో జిల్లాలో యూరియా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా అందించాలని గణపురం(ము) సోసైటీ మాజీ ఛైర్మన్, గండ్ర యువసేన ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి అన్నారు. రైతులకు కనీసం యూరియా అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులను అనేక ఇబ్బందులను గురించేస్తుందని, రైతుబంధు, రుణమాఫీ, రైతులకు గిట్టుబాటు ధర విషయంలో మాట తప్పిందని కనీసం రైతులకు వరద నష్టం జరిగిన పట్టించుకోలేదని, యూరియా కూడా ఇవ్వని పరిస్థితికి కారణం వహించి, ఇప్పటికైనా ప్రభుత్వం భాధ్యత తీసుకొని యూరియా అందించాలని కోరారు. ఇ విషయంలో స్థానిక జిల్లా మంత్రి, జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ జిల్లా యంత్రాంగం, మార్క్ ఫెడ్, అధికారులు స్పందించి సరఫరా వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రధాని తల్లి పై అభ్యన్తరకర వాక్యాలను నిరసిస్తూ రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 31:** ఇటీవల బీహార్‌లో రాహుల్ గాంధీ నిర్వహించిన కాంగ్రెస్ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ తల్లి గురించి అవమానకరా అసభ్యకర వాక్యాలకు. ఇది వ్యక్తిగత అవమానం మాత్రమే కాకుండా, మన భారతీయ సంస్కృతిలో తల్లిని గౌరవించే విలువలకు అవమానం అని ఆదివారం భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు చేలుమళ్ళ ప్రవీణ్ కుమార్ బనగాని రాజశేఖర్ ఆధ్వర్యంలో గణపురం మండల కేంద్రంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేవైఎం కళాశాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్ బిజెపి జిల్లా కార్యదర్శి జిట్టా బోయిన సాంబయ్య బిజెపి మండల ఉపాధ్యక్షులు మాదాసు మొగిలి గౌడ్ బిజెపి జిల్లా నాయకులు దుగ్గిశెట్టి పూర్ణచందర్ బిజెపి సీనియర్ నాయకులు బొద్దుల మొగిలి సోమా దామోదర్ బిజెపి మండల నాయకులు భూక్యా హరిలాల్ మండల రాజు బిల్లా దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నాగలింగేశ్వర స్వామి వారికీ పట్టు వస్త్రాలు సంపర్పించిన రౌతు రాజు



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 31 :** గణపురం మండల కేంద్రంలోని శ్రీ నాగ లింగేశ్వర స్వామి కాకతీయుల ఆలయం రెడ్డి గుడి దేవాలయానికి సోమవారం సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు అందిచిన దాత గణపురం మండల కేంద్రానికి చెందిన రౌతు రాజు(టీచర్ )చైతన్య ఆ దంపతులకు స్వామివారి కృప కటాక్షాలు కలగాలని ఆలయ కమిటీ దీవించింది.

## వినయ్ హాస్పిటల్ నిర్వాహకులు ఉచిత మెగా హెల్త్ క్యాంపు అన్నదానం కార్యక్రమం



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 31:** గణపురం మండల కేంద్రానికి చెందిన వినయ్ హాస్పిటల్ నిర్వాహకులు చెలమల్ల సంపత్ వారి కుమారుడు క్రీస్తు శేషులు వినయ్ కుమార్ జన్మదినం జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఉచిత మేఘహెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నారు అలాగే మహా అన్నదానం నిర్వహించడం జరిగింది మండలం నలుమూలల నుండి నాయకులు ప్రజలు పెద్దఎత్తున హెల్త్ క్యాంపలో పాల్గొన్నన్నారు.వారికీ ఆరోగ్య పరీక్షలు చేసి ఉచితం గా మందులు పంపిణి చేసారు అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.